RNI: TGBIL/26/A2289

# మన తొలివెలుగు

తెలుగు దినపత్రిక
www.manatolivelugu.in
CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)
హైదరాబాద్ | గురువారం 30 జూలై 2026 | సంపుటి : 1 | సంచిక : 58 | పేజీలు : 8 | వెల : 2/-

## పసిడి రుణాలు 30 లక్షల కోట్లు!

**ముంబై :** బంగారం తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య భారీగా పెరుగుతున్నది. ప్రస్తుతం రూ.18 లక్షల కోట్ల స్థాయిలో ఉన్న బంగారం రుణాలు వచ్చే రెండేండ్లలో రూ.30 లక్షల కోట్లకు చేరుకోనున్నట్టు తాజా సర్వేలు అంచనావేస్తున్నాయి. బంగారం తాకట్టుపై రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థల్లో నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)లు దూసుకుపోతున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. పసిడి రుణాల మంజూరులో బ్యాంకుల కంటే బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు(ఎన్‌బీఎఫ్‌సీ)లు వేగంగా వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయని పేర్కొంది. వీటి నిర్వహణలోని ఆస్తులు వచ్చే రెండేండ్లలో 35 శాతం మేర పెరగనుండగా, మొత్తం బకాయిల్లో గతేడాది 22 శాతంగా ఉండగా, వచ్చే రెండేండ్లలో ఇది 23 శాతానికి ఎగబాకనున్నదని తెలిపింది. బ్యాంకులతో పోలిస్తే ఎన్‌బీఎఫ్‌సీలు బంగారం తాకట్టుపై రుణాలు విరివిగా మంజూరు చేస్తున్నాయని, వీటి వృద్ధి సరాసరిగా 30 శాతం నుంచి 35 శాతానికి ఎగబాకుతున్నదని వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో వార్షిక వృద్ధిరేటు 38 శాతంగా ఉండగా, వీటిలో బ్యాంకులు 35 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, ఎన్‌బీఎఫ్‌సీలు 54 శాతం పెరుగుదల కనిపించింది. రిటైల్ రంగంపై ఎన్‌బీఎఫ్‌సీలు మరింత దృష్టి సారించడం వల్లనే బంగారం రుణాలు భారీగా పెరిగాయని ఇక్రా వెల్లడించింది.

# పలు జిల్లాలో భారీ వర్షం



- మేడారం దర్శనానికి వచ్చిన కారుడ్రైవర్ గల్లంతు
- మంచిర్యాల జిల్లాలో గోడ కూలి నలుగురికి గాయాలు..వాగు దాటుతూ ఆదివాసీ మహిళ మృతి

**మంచిర్యాల/ములుగు/ఖానాపూర్**

తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ములుగు జిల్లాలో భారీ వర్షం కారణంగా పలు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలు ఏజెన్సీ గ్రామాలకు బాహ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. వాజేడు మండల పరిధిలోని ఇసుక వాగు డైవర్షన్ రహదారిపై ప్రవహిస్తుండటంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు వాగు ఆవతలి వైపున ఉన్న 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 10 మీటర్లకు చేరుకుంది. ? మేడారం సమ్మక్క, సారలమ్మల దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఘట్‌కేసర్‌కు చెందిన కారు డ్రైవర్ తిమ్మయ్య జంపన్నవాగులో వరద ఉధృతికి గల్లంతయ్యాడు. వెంకటాపురం(కె) మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టులోకి సామర్థ్యానికి మించి వరద చేరడంతో నాలుగు గేట్లను ఎత్తి దిగువకు - మిగతా3లో



## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

- రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!
- నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్
- హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు
- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?

# 'సర్'కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

- 3లోగా ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ 100% పూర్తిచేయాలి
- పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు
- ఏఎస్డీ జాబితా తయారీలో బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ




**హైదరాబాద్**

ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రి య పురోగతి, డిజిటలైజేషన్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడు తూ.. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఐదు రోజులు గడువు మాత్రమే ఉన్నందున, ఆగస్టు 3లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 76% డిజిటలైజేషన్, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 90% వరకు పూర్తయిందని, ఖానాపూర్, బాలొండ, - మిగతా3లో



## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా

# రియల్టర్ల ఆగడాలకు చెక్!



- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు కొత్త పాలసీ సిద్ధం!
- మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో మార్ట్‌గేజ్ ఆస్తులు వెనక్కు
- పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్‌ను తనిఖీ చేసి ఓసీ జారీ
- మార్టిగేజ్ ధ్రువీకరణకు యూఎల్‌బీల బాధ్యత

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో నగర జనాభా పెరుగుతున్నందున కుప్పలు కుప్పలుగా అపార్ట్‌మెంట్‌లు పుట్టుకొస్తునే ఉన్నాయి. ఇలా కట్టిందే ఆలస్యం అలా కొనుగోలు అవుతున్నాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది పలు మోసాలకు పాల్పడుతున్నారు. భవనంలో మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో పురపాలక సిబ్బంది సాయంతో మార్ట్‌గేజ్ ఆస్తులను విడిపించుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారు. ఇటీవల ఓ బిల్డర్ హైదరాబాద్‌లో ఈ తరహా మోసానికి పాల్పడ్డాడు. ఇకపై ఇలాంటి ఉల్లంఘనలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం కుదరదని తెలిపింది. ఇలాంటి మోసాలు ఎక్కువగా పుర, నగర పాలికల్లో ఉండే దిగువ స్థాయి అధికారులు, కొందరు బిల్డర్లు కుమ్మక్కై చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దాంతో మార్ట్?గేజ్? విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు పలు సంస్కరణలు తీసుకుని వచ్చింది. ఈ విధానాన్ని మొదట హైదరాబాద్?లోని మహానగర పరిధిలో చేయనున్నట్లు తెలుస్తోంది. దీన్ని ఒకటి, - మిగతా3లో



## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

- వారికి క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ
- సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- విద్యార్థులపై దాడికి అమిత్‌షాయే బాధ్యుడు
- రాహుల్‌గాంధీ ఆరోపణలు

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన
- దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన



# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్



యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.

**రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్**

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు.

"ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."

**కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్**

కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్? ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

**గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష**

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు–2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

# 'ఎన్నిసార్లు చెప్పాలి'

# జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ భారత్‌లో అంతర్భాగమే

జమ్మూకశ్మీర్‌పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఏ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్ టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్‌ను షేర్ చేస్తూ, "నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి" అనే క్యాప్షన్‌ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్?స్టా పోస్టులో "జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్? కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది" అని తేల్చిచెప్పింది.

"ప్రస్తుతం పాకిస్థాన్? అక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్?లో ఉన్న జమ్మూకశ్మీర్?, లద్దాఖ్?లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు."

**ఫ్యాక్ట్ చెక్?**

భారత విదేశాంగ శాఖ తన ఎక్స్? ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్? తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. "జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్ భారత్?లో అంతర్భాగాలు




కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్? 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్?కు? పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్? అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్?వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది" అని అన్నాడు.

ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్? ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్?తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్?కోట్?, మిర్పూర్? ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

**పీఓకేలో నిరసనలు**

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, నిరసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ), అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్? వైపు మార్చ్?కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్?కోట్?లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్? 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని 'అమరవీరులు'గా పేర్కొంటూ, తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్?కోట్?లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్? పాకిస్థాన్? అధికారులను కోరింది.

# విద్యార్థులపై వేధింపులు ఆగకపోతే మళ్లీ ఉద్యమం

నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై నిరసనలు తెలిపిన విద్యార్థులపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు వెంటనే నిలిపివేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే త్వరలోనే మరోసారి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిసా ్తమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. ఢిల్లీ విమానాశ్రయం వద్ద బుధవారం మీడియాతో మాట్లాడు తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తమ భవిష్యత్తు, హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్, పెలెట్ గన్స్ వంటి చర్యలు తీసుకోవడం తీవ్రంగా ఖండించారు. జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై బలప్రయోగం జరిగిందని అభిజీత్ దీప్కే ఆరోపించారు. వారిని ఉగ్రవాదుల మాదిరిగా పెల్లెట్ గన్స్?తో లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం ఇలాంటివి చేయకూడదని, విద్యార్థులు తమ భవిష్యత్, హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం తగదని తెలిపారు. ఇలాగే వేధించడం కొనసాగిస్తే మళ్లీ ప్రజల్లోకి వెళ్లి ఉద్యమం చేపడతామని స్పష్టం




చేశారు. మరోసారి ఆందోళన చేపడతారా? అనే ప్రశ్నకు స్పందించిన దిప్కే, ప్రభుత్వం తన తీరును మార్చుకోకపోతే తప్పకుండా మరో ఉద్యమం ఉంటుందని చెప్పారు. అది త్వరలోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జెన్–జెడ్ యువతపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై దిప్కే స్పందించారు. ఆమె వ్యాఖ్య లను ఎవరు సీరియస్‌గా తీసుకుంటారని కొట్టిపారేశారు. మరోవైపు జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన సీజేపీ నిరసనలు, చలో సంసద్ సందర్భంగా రాళ్లతో నిండిన ట్రక్కు కనిపించడంపై ఢిల్లీ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. సోషల్? మీడియాలో వైరల్ అవుతున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆ లారీకి నిరసన కార్యక్రమాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అన్నారు. వాటికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం, వివాదాస్పదంగా మారిన ట్రక్కును జులై 16న జరిగిన ఓ రోడ్డు ప్రమాదం కేసులో స్వాధీనం చేసుకున్నారు. ఈఈసీఓ వ్యాన్?ను ట్రక్కు ఢీకొనడం వల్ల ఆరుగురు గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్?లో ఎఫ్?ఐఆర్? నంబర్ 65/2026 నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా ట్రక్కును పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న ట్రక్కును చట్టపరమైన ప్రక్రియలో భాగంగా, భద్రత దృష్ట్యా మొదట సంసద్ మార్గ్ పోలీస్ స్టేషన్ సమీపంలో నిలిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తగినంత స్థలం లేకపోవడం వల్ల తాత్కాలికంగా బయట పార్క్ చేసినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-



విద్యార్థులపై జరిగిన పోలీసు దాడికి సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయటంతోపాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని ప్రధాని మోదీని కోరారు. ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన రాహుల్‌గాంధీ, సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. విద్యార్థులపై కాల్పులు జరిపిన వారంతా నేరుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే పనిచేస్తారని రాహుల్ ఆరోపించారు. అయితే, దెబ్బలు తిన్న ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం జరిగేలా కచ్చితంగా చూస్తామని పేర్కొన్నారు. విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన వారికి కచ్చితంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులపై జరిగిన దాడులకు సంబంధించి తమ దగ్గర ఫోటోలు, వీడియోలన్నింటినీ సేకరించామన్నారు. మరోవైపు, లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయితే బీజేపీ, ఆర్?ఎస్?ఎస్ లేదా మరెవరికీ తాను ఎప్పటికీ క్షమాపణలు చెప్పబోనని రాహుల్ తేల్చిచెప్పారు. సభలో మంత్రులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ ఓంబిర్లా, ప్రతిపక్ష నేతనైన తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

"జులై 25న కొన్ని ప్రశ్నలు సంధిస్తూ హోంమంత్రి అమిత్‌షాకు నేను లేఖ రాశా. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడకపోతే ఎవరు ఆ పని చేశారని అడిగా. విద్యార్థులపై దాడికి అమిత్‌షా బాధ్యులని నేను చెప్పా. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. అయితే, ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నిస్తే ఢిల్లీ వీధుల్లో విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ గన్ తగిలి ఒక యువకుడి కన్ను కోల్పోవాల్సి వచ్చింది. పెల్లెట్ గన్ తగిలి గాయమైనట్లు ఎయిమ్స్ మెడికల్ సర్టిఫికెట్ చూశా. అత్యంత దారుణంగా ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు."

**'ఫేషియల్ రికగ్నిషన్, బజరంగ్ దళ్ దాడులకు పాల్పడుతున్నారు'**

మరోవైపు, శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై దాడులు చేయడం తనకు తీవ్ర ఆందోళన కలిగించిందని రాహుల్? పేర్కొన్నారు. హోం మంత్రి, ఆయన భావజాలం కలిగిన వారు తెరవెనుక ఉండి ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. "వారు 'ఫేషియల్ రికగ్నిషన్' (ముఖ గుర్తింపు) సాంకేతికతను వాడుతున్నారు, విద్యార్థులను బెదిరిస్తున్నారు. అంతేకాకుండా బజరంగ్ దళ్‌ను వారిపై ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అందుకే నేను ఈ రోజు ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నాను. ఈ విషయంపై అందరి దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నా. ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తోందన్న విషయం ప్రతి విద్యార్థికీ, వారి తల్లిదండ్రులకూ తెలియాలని నేను కోరుకుంటున్నా. వీరు మన పిల్లలు, మన భవిష్యత్తు. వారిపై దాడి చేయడం, బెదిరించడం, కొట్టడం లేదా కనీసం వారిని తాకడం కూడా ప్రభుత్వానికి తగదు. విద్యార్థులు ఎలాంటి నేరమూ చేయలేదు. ఒకవేళ వారు ఏదైనా నేరం చేసి ఉంటే, వారు నేరం చేశారని, వారికి శిక్ష పడాలని చెప్పే మొదటి వ్యక్తిని నేనే అయ్యేవాడిని. కానీ ఈ యువతీయువకులు ఏ తప్పూ చేయలేదు" అని రాహుల్? గాంధీ పేర్కన్నారు.

**'నా మైక్‌ను మాత్రమే ఆపగలరు'**

అంతకుముందు కూడా, పేపర్ లీక్ నిరోధక చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో తాను మాట్లాడకుండా బీజేపీ అడ్డుకుందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తన ప్రసంగంలో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దమనకాండను ప్రస్తావించినట్లు చెప్పారు. అందుకు హోంమంత్రి అమిత్ షానే బాధ్యుడని పేర్కొన్నట్లు రాహుల్ చెప్పారు. అధికార పక్ష సభ్యులు తన మైక్‌ను మాత్రమే ఆపగలరు కానీ విద్యార్థుల ప్రతిధ్వనిని ఆపలేరంటూ ఎక్స్ పోస్టులో రాహుల్ పేర్కొన్నారు.

## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!**

**నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్**

**హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?**

ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి ఆస్పత్రికి చేరడం ఆలస్యమై ప్రాణాలు పోయే పరిస్థితులకు త్వరలోనే చెక్ పడబోతోంది. నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్ సిద్ధమవుతోంది. హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చుతో, హెలిప్యాడ్‌తో పనిలేకుండా నేరుగా ఇళ్ల పైకప్పుల పైనే ఈ 'గాలి మోటారు' ల్యాండ్ కాగలదు. 2028 నాటికి రానున్న ఈ విద్యుత్ విహంగం కథేంటో ఇప్పుడు చూద్దాం. చెన్నై వంటి మహానగరాల్లో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు కూడా గమ్యస్థానాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యకు పరిష్కారంగా గాల్లో ప్రయాణించే విద్యుత్ ఎయిర్ అంబులెన్స్‌ను చెన్నై ఐఐటీ ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న 'ది ఇ ప్లేన్ కంపెనీ' స్టార్టప్ నిపుణులు రూపకల్పన చేశారు. ఐఐటీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ సత్యా చక్రవర్తి నేతృత్వంలో రూపొందుతున్న ఈ విద్యుత్ విమానానికి సంబంధించి, ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి అనుమతులు లభించాయి.

**ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు**

భారత్‌లోని పలు నగరాల్లో ఇప్పటికే ఎయిర్ అంబులెన్స్‌ల సేవలు ఉన్నాయి. అయితే అవన్నీ హెలికాప్టర్లు లేదా చిన్న సైజు విమానాలు. కానీ ది ఇ–ప్లేన్ కంపెనీ తయారు చేస్తోంది విద్యుత్ విహంగం కావడం గమనార్హం. హెలికాప్టర్‌ను అంబులెన్స్‌గా వాడితే లక్షల్లో ఖర్చు అవుతుంది. ఇది విద్యుత్‌తో నడవడం వల్ల ఛార్జీలు, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. హెలిప్యాడ్, ఎయిర్‌స్ట్రిప్‌తో పనిలేదు. ఉన్న చోటు నుంచే నిలువుగా పైకి లేవడం, కిందకు దిగడం దీని ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల దూరం వెళ్లే ఈ విహంగంలో 750 కిలోల లిథియం–అయోడిన్ బ్యాటరీ ఉంటుంది. పైలట్‌తో పాటు రోగి, నర్స్ వెళ్లేలా డిజైన్ చేశారు. అలాగే ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా ఎయిర్ టాక్సీని సిద్ధం చేస్తున్నారు. భవనాల పైకప్పులపై కేవలం 5వేల చదరపు అడుగుల స్థలం ఉంటే ఇవి సులభంగా ల్యాండ్ కాగలవు. ప్రస్తుతం ఐఐటీ తయ్యూర్ క్యాంపస్‌లో ప్రయోగ పరీక్షలు జరుపుకొంటున్న ఈ గాలి మోటరు, అన్ని అనుమతులు పూర్తయి 2028 నాటికి అందుబాటులోకి రానుంది. "ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ నమూనాను రూపొందిస్తున్నాం. దాని భాగాలను సమీకరిస్తున్నాం. సివిల్ ఏవియేషన్ అథారిటీ నియంత్రణ నిబంధనలను మేరకు ఇందులో ఎగిరే ఎత్తు, శిక్షణ, భద్రతా విధానాలు, ల్యాండింగ్ ప్యాడ్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పాటిస్తున్నాం. ఈ ఎయిర్ టాక్సీని రిమోట్‌గా ఆపరేట్ చేస్తారు. అయితే, ప్రస్తుతం మేం ఎయిర్ టాక్సీ, ఎయిర్ అంబులెన్స్ రెండింటినీ అభివృద్ధి చేస్తున్నాం. అయితే, తొలుత ఎయిర్ అంబులెన్స్‌ను అభివృద్ధి చేస్తాం. దీనిలో ఒక పైలట్, రోగి, శిక్షణ పొందిన నర్సుతో సహా ముగ్గురిని తీసుకువెళ్లేలా రూపొందిస్తాం. ఇక, ఎయిర్? టాక్సీ విషయానికొస్తే, అందులో ఒక పైలట్, ఇద్దరు ప్రయాణికులు వెళ్లేలా రూపొందిస్తున్నాం. ఒక సంవత్సరంలోగా, ఎయిర్ అంబులెన్స్, ఎయిర్ టాక్సీ డిజైన్‌ను పూర్తి చేసి, దానిని భారత పౌర విమానయాన సంస్థ (సివిల్ ఏవియేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) ద్వారా పరీక్ష కోసం పంపుతాం. వారు ఆమోదం తెలిపిన తర్వాత, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం"

**రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్**

అయితే, ఈ–ప్లేన్ డిజైన్ కోసం 2023లోనే ధ్రువీకరణ పత్రాలను పొందామని, ఈ–ప్లేన్ టాక్సీ ఆపరేటర్లకు అందించే శిక్షణ, విమానాల పైలట్లకు అందించే శిక్షణ మాదిరిగానే ఉంటుందని ప్రొఫెసర్ పేర్కొన్నారు. అయితే, ఈ టాక్సీల మరో ప్రత్యేకత ఏమిటంటే, రన్‌వే లేని ప్రదేశం నుంచి కూడా నేరుగా టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేలా ఈ–ప్లేన్ టాక్సీ రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పీఓకేలో ఏం జరుగుతోంది

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతోన్న ప్రజా ఆందోళనలతో పాక్ ఆక్రమిత కశ్మీర్ అట్టుడుకుతోంది. ఎన్నికలను బహిష్కరిస్తూ చేపట్టిన ఉద్యమం ఉద్రిక్తంగా మారింది. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన లాంగ్ మార్చ్‌కు ముందు భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో కనీసం 20 మంది నిరసనకారులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించి, గాల్లోకి కాల్పులు జరిపాయి. అయినప్పటికీ జనం వెనక్కి తగ్గలేదు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్యమాన్ని ఉక్కుపాదం అణచివేయడానికి దాయాది చేయని ప్రయత్నం లేదు. పీఓకేలో ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన స్థానికులపై క్రూరత్వానికి పాల్పడుతోంది. ముజఫర్‌పూర్ లాంగ్ మార్చ్‌కు ముందు నిరసనకారులపై పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో గత 24 గంటల్లో కనీసం 20 మంది కశ్మీరీలు మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. రావల్‌కోట్‌లోని డ్రైక్ వద్ద నిరసనకారులను పాక్ బలగాలు లక్ష్యంగా చేసుకోవడంతో హింస చెలరేగినట్లు సమాచారం. ఎన్నికలను బహిష్కరణకు పిలుపునిచ్చిన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) కోర్ కమిటీ సభ్యుడు, అధికార ప్రతినిధి ఉమర్ నజీర్ కశ్మీరీ సోదరుడు ఉస్మాన్ నజీర్‌తో సహా 20 మందిని భద్రతా దళాలు హతమార్చినట్లు వర్గాలు తెలిపాయి. దీంతో జూన్ 5 నుంచి పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 80కి చేరుకుంది.గుమిగూడి ఉన్న నిరసనకారులపై భద్రతా దళాలు కాల్పులు జరపడంతో మృతదేహాలు రోడ్లపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. పీఓకే ఇన్‌ఫ్లూయెన్సర్ అఖీల్ భాయ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. మాకు అండగా నిలబడాలని వేడుకున్నాడు. "మిత్రులారా మా పరిస్థితులు చాలా దయనీయంగా మారాయి... రావల్‌కోట్ మృతదేహాలతో, గాయపడినవారితో నిండిపోయింది.. దేవుడి కోసం, ఈ క్షణంలో మాకు అండగా నిలబడండి.. దయచేసి, మాకు తోడుగా ఉండండి" వేడుకున్నాడు.తృటిలో నేను ప్రాణాలతో బయటపడ్డాను. నా ప్రాణాల గురించి ఇక చింతలేదు.. ఎంతో మంది సోదరులు అమరులైన తర్వాత నేను మీముందుకు వచ్చి చేతులు జోడించి వేడుకుంటున్నాను.. దయచేసి కొంచమైన విచక్షణతో ఆలోచించండి.. ఈ వీడియోను చూస్తున్న అంతర్జాతీయ మీడియాను విజ్ఞప్తి చేసేది ఒకటే.. దయచేసి మాకు మద్దతు ఇవ్వండి. మేము ప్రశాంతమైన ప్రజలం.. లెక్కలేనన్ని మృతదేహాలు, లెక్కలేనంత మంది గాయపడ్డారు. మృతదేహాలను మా భుజాలపై మోసి మోసి అలసిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశాడు.పీఓకేలో ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చి, ఉద్యమాన్ని నడిపిస్తున్న జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నాయకులను పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. సోమవారం నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలుకాగా.. భద్రత కోసం 14 వేల మందికిపైగా సైనికులను పీఓకేలో ఇస్లామాబాద్ మోహరించింది. అంతేకాదు, పలు ప్రాంతాల్లో స్నైపర్లను మోహరించగా.. ఆందోళనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు నిజమైన తూటాలు, లాంగ్ రేంజ్ టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.ఐఏఎన్ఎస్ నివేదిక ప్రకారం.. గత కొన్నివారాల నుంచి నిరసనలు జరుగుతున్న ఈ ప్రాంతంలో అసమ్మతిని ఉక్కుపాదం అణచివేయడానికి ఆందోళనకారులపై కాల్పులు జరపాలని భద్రతా దళాలను ఆదేశించారు. పీఓకే ప్రజలపై బలప్రయోగంతో పాటు ఇంటర్నెట్, మొబైల్ సేవలను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. ఆ ప్రాంతంలోని అనేక చోట్ల విద్యుత్, నీటి సరఫరాను కూడా నిలిపివేశారు.పీఓకే స్థానిక అసెంబ్లీలోని 53 స్థానాలకు గానూ 45 సీట్లకు ఆగస్టు 10 వరకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 8 స్థానాలకు మహిళలు, టెక్నోక్రాట్స్, మతపెద్దలను నామినేట్ చేస్తారు.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై భారత్ స్పందించింది. పీఓకేలో జరుగుతోన్న మానవహక్కుల ఉల్లంఘనలను బయట ప్రపంచానికి తెలియకుండా కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో భాగమే ఈ ఎన్నికల నాటకని భారత్ మండిపడింది. ఆక్రమిత ప్రాంతం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తీవ్ర స్థాయిలో దాయాదిపై విమర్శలు గుప్పించారు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో స్థానిక అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయనే వార్తలను మనం చూశాం.. జమ్మూ కశ్మీర్, లడక్ సహా బలవంతంగా పాక్ ఆక్రమించుకున్న భూభాగం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. అక్కడ జరుగుతున్న ఎన్నికల తతంగం ఇస్లామాబాద్ ఆక్రమణలను కప్పిపుచ్చుకోవడం, తీవ్ర మానవహక్కుల ఉల్లంఘనల వంటి అకృత్యాలను బయటి ప్రపంచానికి తెలియకుండా చేసే ప్రయత్నమే. ఆర్థిక వనరుల దోపిడీ, ప్రాథమిక హక్కులు హరించడం, అణచివేత వంటి వాటి ఫలితమే ఇటీవల అక్కడ జరుగుతున్న ఉద్యమం" అని రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు మైనారిటీలు, వారి సాంస్కృతిక హక్కుల పరిరక్షణలో ఆ దేశానిది అత్యంత చెత్తన రికార్డు.. అలాంటి వారు చేస్తోన్న వ్యర్థ ప్రయత్నాలను మరింత నకిలీవిగా కనబడేలా చేస్తాయి"అని ఆయన అన్నారు. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. జులై 27వ తేదీన మిర్పూర్ డివిజన్‌లోని 13 సీట్లకు పోలింగ్ ముగిసింది. ముజఫర్‌బాద్ డివిజన్‌లోని 9తో పాటు శరణార్థులకు కేటాయించిన 12 సీట్లకు ఆగస్టు 2, పూంచ్ డివిజన్‌లోని 11 స్థానాలకు ఆగస్టు 10న పోలింగ్ నిర్వహిస్తారు.

# రాజ్యాంగమే సర్వోన్నతం..

## ప్రభుత్వానికైనా, అధికారులకైనా అంతిమ అధికారం రాజ్యాంగానిదే!



ప్రజాస్వామ్య వ్యవస్థ మూడు ప్రధాన స్తంభాలపై నిలబడి ఉంటుంది. శాసన వ్యవస్థ చట్టాలను రూపొందిస్తుంది. కార్యనిర్వాహక వ్యవస్థ వాటిని అమలు చేస్తుంది. న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని, చట్టాలను పరిరక్షిస్తూ అన్ని వ్యవస్థలు తమ పరిధిలో పని చేస్తున్నాయా లేదా అనే విషయాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ మూడు వ్యవస్థలలో ఏ ఒక్కటి కూడా తన పరిధిని దాటి వ్యవహరించినా ప్రజాస్వామ్య సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే భారత రాజ్యాంగ నిర్మాతలు చట్టబద్ధమైన (రూల్ ఆఫ్ లా) పాలన అనే సూత్రాన్ని ప్రజాస్వామ్యానికి ప్రాణంగా భావించారు. తెలంగాణ హైకోర్టులో హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ వ్యవహారానికి సంబంధించిన పరిణామాలు పరిపాలనా వ్యవస్థలో రాజ్యాంగబద్ధ బాధ్యతలపై దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం, కోర్టు ధిక్కరణ విచారణలను సైతం పట్టించుకోకపోవడం, న్యాయస్థానం వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి వంటి అంశాలు కేవలం ఒక అధికారి వ్యక్తిగత వ్యవహారంగా కాకుండా మొత్తం పరిపాలనా వ్యవస్థ బాధ్యతను ప్రశ్నించే పరిస్థితిని సృష్టించాయి.

భారతదేశంలో ఏ అధికారి అయినా, ఏ ప్రభుత్వం అయినా, ఏ సంస్థ అయినా రాజ్యాంగం కంటే గొప్పది కాదు. ప్రతి ఒక్కరూ ప్రధానంగా గుర్తుంచుకోవలసిన విషయమిది. ప్రభుత్వం జారీ చేసిన ఒక ఉత్తర్వు (జీవో) ద్వారా ఏర్పడిన సంస్థకు చట్టానికి అతీతమైన అధికారాలు లభించవు. జీవో అనేది శాసనసభ చేసిన చట్టానికి లోబడే ఉంటుంది. ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా న్యాయస్థానాల అధికారాలు, చట్టబద్ధమైన శాఖల అధికారాలను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడితే అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మారుతుంది.

రాజ్యాంగంలోని అధికరణం-141 ప్రకారం సుప్రీంకోర్టు ప్రకటించిన న్యాయసూత్రాలు దేశంలోని అన్ని కోర్టులకు, ప్రభుత్వ అధికారులు కట్టుబడి ఉండాలి. అధికరణం-144 ప్రకారం దేశంలోని ప్రతి సివిల్ సర్వెంట్, న్యాయాధికారి సుప్రీంకోర్టుకు సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. ఇదే సూత్రం హైకోర్టుల తీర్పుల విషయంలో కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ అధికారి హైకోర్టు ఉత్తర్వులను గౌరవించి అమలు చేయాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత కలిగి ఉంటారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ఒక ఆదేశం ఇచ్చిన తర్వాత దానిని అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం ప్రభుత్వ అధికారికి ఉండదు. తప్పకుండా అమలు చేయడం విధి. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ ఆదేశాలు, పరిపాలనా సౌలభ్యం ఏ కారణంతోనైనా కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడం ప్రజాస్వామ్య వ్యవస్థనే బలహీనపరుస్తుంది. కోర్టు ధిక్కరణ చట్టం-1971 ప్రకారం కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయకుండా ఉండటం సివిల్ ధిక్కరణగా పరిగణనలోకి వస్తుంది. ఈ చట్టం ఉద్దేశం అధికారులను శిక్షించడం మాత్రమే కాదు, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడటం. ఎందుకంటే కోర్టు తీర్పులు అమలుకాకపోతే న్యాయం కేవలం కాగితాలకే పరిమితమవుతుంది.

సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నది. ప్రభుత్వ అధికారులు చట్టానికి అతీతులు కాదని, అధికారంలో ఉన్న వ్యక్తులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ఆ అధికారి బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం పదేపదే స్పష్టం చేసింది. ప్రభుత్వ యంత్రాంగం కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం రాజ్యాంగ పాలనను బలహీనపరుస్తుందని వ్యాఖ్యానించింది.

సివిల్ సర్వెంట్ అంటే రాజకీయ నాయకుడి ప్రతినిధి కాదు, రాజ్యాంగ ప్రతినిధి. అందుకే ఆల్ ఇండియా సర్వీస్ (కండక్ట్) రూల్స్, 1968 ప్రకారం ప్రతి అధికారి నిజాయితీ, నిష్పాక్షికత, చట్టబద్ధతతో వ్యవహరించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. సేవా నియమాలు అధికారికి అధికారం ఇవ్వడమే కాదు, ఆ అధికార వినియోగానికి స్పష్టమైన పరిమితులను కూడా విధిస్తాయి. చట్టం అనుమతించిన మేరకే చర్యలు తీసుకోవాలి. చట్టం ఇవ్వని అధికారాన్ని స్వయంగా సృష్టించుకోవడానికి అవకాశం లేదు. హైడ్రా వంటి సంస్థల విషయంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఒక జీవో ద్వారా ఏర్పాటు చేసిన సంస్థకు చట్టబద్ధమైన రెవెన్యూ అధికారాలపై పూర్తి ఆధిపత్యం ఉండదు. భూఆక్రమణల విషయంలో సంబంధిత చట్టాలు, రెవెన్యూశాఖ అధికారాలు, సహజన్యాయ సూత్రాలు అన్నీ పాటించాల్సిందే. నోటీస్ ఇవ్వకుండా, వినతులు వినకుండా, కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టి పరిపాలనా చర్యలు తీసుకోవడం రాజ్యాంగపరంగా నిలబడటం కష్టం.

ఇటువంటి సందర్భాల్లో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏమిటంటే ప్రభుత్వ మద్దతు ఉన్నదనే భావనతో అధికారులు తమ అధికార పరిధిని దాటి వ్యవహరించడం. రాజకీయ నాయకత్వం మారుతుంది. ప్రభుత్వాలు మారుతాయి. కానీ సివిల్ సర్వెంట్ మాత్రం రాజ్యాంగానికి విధేయుడిగా కొనసాగాలి. అధికారికి రక్షణ కల్పించేది రాజకీయ నాయకత్వం కాదు, చట్టబద్ధమైన విధి నిర్వహణ మాత్రమే.

భారతదేశ పరిపాలనా చరిత్రలో ఎన్నో సందర్భాల్లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. నేను ప్రభుత్వ ఆదేశాలు పాటించాను అనే కారణం కోర్టు ధిక్కరణకు రక్షణ కాదని పలు తీర్పులు పేర్కొన్నాయి. చట్టవిరుద్ధమైన ఆదేశాన్ని అమలు చేయకుండా ఉండటం కూడా ఒక ప్రభుత్వ అధికారి విధిలో భాగమే. భారత రాజ్యాంగం హైకోర్టులకు కేవలం వివాదాలను పరిష్కరించే అధికారాన్ని మాత్రమే ఇవ్వలేదు. అధికరణం- 215 ప్రకారం ప్రతి హైకోర్టు ఒక కోర్ట్ ఆఫ్ రికార్డ్. అంటే తన గౌరవాన్ని, తన ఆదేశాల అమలును కాపాడుకొనే స్వతంత్ర అధికారాన్ని కలిగి ఉంటుంది. కోర్టు ధిక్కరణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొనే అధికారం కూడా ఈ రాజ్యాంగ నిబంధన నుంచే ఉద్భవిస్తుంది. ఇది వ్యక్తిగతంగా న్యాయమూర్తి ప్రతిష్ఠను కాపాడేందుకు కాదు, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించేందుకు.

కోర్టు ఒక ఉత్తర్వు ఇచ్చిన తర్వాత ప్రభుత్వ అధికారి దానిని అమలు చేయకుండా పదేపదే నిర్లక్ష్యం చేస్తే, అది ఒక వ్యక్తిపై జరిగిన అన్యాయం మాత్రమే కాదు, మొత్తం రాజ్యాంగ వ్యవస్థకే సవాలు చేసినట్టే. అందుకే సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో రూల్ ఆఫ్ లా అనేది భారత రాజ్యాంగపు ప్రాథమిక నిర్మాణంలో భాగమని స్పష్టం చేసింది. ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేయడానికి ఏర్పడుతాయి. అయితే ప్రభుత్వ ప్రతి చర్య కూడా చట్టానికి లోబడే ఉండాలి. కార్యనిర్వాహకశాఖ తనకు నచ్చిన విధంగా చట్టాలను అమలు చేయడం, లేదా కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) ఒక చట్టానికి ప్రత్యామ్నాయం కాదు. అది చట్టానికి లోబడి ఉన్నంత వరకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది.

భూపరిపాలన విషయంలో శాసనసభ రూపొందించిన రెవెన్యూ చట్టాలు స్పష్టంగా అధికారాలను నిర్దేశిస్తాయి. భూమి యాజమాన్యం, ఆక్రమణ, సర్వే, రికార్డుల సవరణ, స్వాధీనం వంటి అంశాలకు సంబంధించి ఏ శాఖకు ఏ బాధ్యత అనే విషయం చట్టం నిర్ణయిస్తుంది. అలాంటి పరిస్థితిలో ఒక కార్యనిర్వాహక సంస్థ తన పరిధిని దాటి ఇతర శాఖల చట్టబద్ధ అధికారాలను నిర్వీర్యం చేస్తే, అది న్యాయపరమైన ప్రశ్నలను లేవనెత్తడం సహజం.

ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ప్రకారం ఒక ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారి ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని, చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా, సమగ్రతతో వ్యవహరించాలి. అధికార వినియోగం ఎప్పుడూ చట్టబద్ధమైన పరిమితుల్లోనే ఉండాలి. ప్రభుత్వం ఒక చర్య తీసుకోవాలని చెప్పిందనే కారణంతో చట్టవిరుద్ధమైన ఆదేశాలను అమలు చేయడానికి రూల్స్ అనుమతి ఇవ్వలేదు. ప్రభుత్వాలు మారినప్పుడు కూడా ఆ అధికారులే పనిచేస్తారు. కాబట్టి వారి విధేయత వ్యక్తులకు కాదు; రాజ్యాంగానికి లోబడి ఉండాలి. న్యాయవ్యవస్థ తరచూ చెప్పే ఒక ముఖ్యమైన సూత్రం ఏమిటంటే, అధికారం ఎంత ఎక్కువగా ఉంటే, బాధ్యత కూడా అంత ఎక్కువగా ఉంటుంది. ప్రజల ఆస్తి, నివాసం, జీవనోపాధిపై ప్రభావం చూపే అధికారాన్ని వినియోగించే ప్రతి అధికారి కూడా అత్యంత జాగ్రత్తగా, చట్టబద్ధంగా వ్యవహరించాలి. లేకపోతే ప్రజాస్వామ్యంలో అధికారంపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. ఈ మొత్తం పరిణామం నుంచి ప్రభుత్వాలు కూడా ఒక పాఠం నేర్చుకోవాలి. చట్టబద్ధమైన పరిమితుల్లో పనిచేసే అధికారిని ప్రభుత్వం రక్షించడం సహజం. కానీ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన చర్యలను సమర్థించడం, న్యాయవ్యవస్థతో ఘర్షణకు దారితీసే పరిస్థితులను సృష్టించడం ప్రజాస్వామ్య పరిపాలనకు అనుకూలం కాదు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే రాజ్యాంగ వ్యవస్థ బలపడుతుంది. ఈ వ్యవహారంలో చివరికి గుర్తుంచుకోవాల్సిన గొప్ప సత్యం ఒక్కటే.

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వానికి పనిచేస్తారు. కానీ ప్రభుత్వ రాజకీయ కార్యక్రమాలను అమలు చేయడానికి కాదు, రాజ్యాంగం, చట్టాలు నిర్దేశించిన పరిమితుల్లో ప్రజా పరిపాలన నిర్వహించడానికి పనిచేస్తారు. మంత్రి లేదా ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతీ ఆదేశం చట్టబద్ధమని భావించడం సివిల్ సర్వీస్ నైతికత కాదు. చట్టవిరుద్ధమైన ఆదేశాన్ని అమలు చేయకుండా ఉండటమే నిజమైన రాజ్యాంగ విధేయత.జుఇవఎబ్అజవ దీతుఅష్ట్ర

సుప్రీంకోర్టు సోమేశ్ తివారీ వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (2009) కేసులో 'అధికార వినియోగం ఎప్పుడూ ప్రజాప్రయోజనానికి అనుగుణంగా ఉండాలి' అని స్పష్టం చేసింది. ప్రభుత్వ సంస్థలకు చట్టం ఇచ్చిన అధికారాలు ప్రజల హక్కులను రక్షించడానికి మాత్రమే. ప్రజల హక్కులను హరించడానికి కాదు.

ప్రస్తుత పరిణామాలు మరో కీలకమైన ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఏర్పడిన సంస్థకు శాసనసభ రూపొందించిన చట్టాల కంటే ఎక్కువ అధికారం ఎలా ఉంటుంది? ఒక జీవో ద్వారా రెవెన్యూశాఖ, మున్సిపల్, పోలీస్‌శాఖలు, ఇతర చట్టబద్ధ అధికార వ్యవస్థలన్నింటినీ పక్కనపెట్టే విధంగా అధికార కేంద్రీకరణ జరిగితే, అది రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమా? ఈ ప్రశ్నకు సమాధానం చివరికి కోర్టులే చెప్తాయి. కానీ ఈ ప్రశ్న తలెత్తడమే పరిపాలనా వ్యవస్థ ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. రాజకీయ నాయకత్వం కూడా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం చట్టపరమైన పరిమితులను నిర్లక్ష్యం చేయడం చివరికి ప్రభుత్వానికే నష్టం చేస్తుంది. భారత రాజ్యాంగం ప్రభుత్వం మీద అపారమైన విశ్వాసాన్ని ఉంచింది. అదే సమయంలో న్యాయవ్యవస్థకు రాజ్యాంగ సంరక్షక పాత్రను అప్పగించింది. ఈ రెండు వ్యవస్థలు పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

న్యాయస్థానాలను ధిక్కరించి ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా విజయం సాధించలేదు. చట్టాన్ని అతిక్రమించి ఏ అధికారమూ చిరస్థాయిగా నిలబడలేదు. అందుకే ప్రతి సివిల్ సర్వెంట్ తన కార్యాలయంలో ఒక వాక్యాన్ని రాసి పెట్టుకోవాలి. 'నా విధేయత వ్యక్తికి కాదు, పదవికి కాదు, ప్రభుత్వానికి కూడా కాదు, నా మొదటి, చివరి విధేయత భారత రాజ్యాంగానికే. ఇష్టారాజ్యం అంటే నడువదు.. రాజ్యాంగమే సర్వోన్నతం. అదే నిజమైన అఖిల భారత సర్వీసుల ఆత్మ. అదే ప్రజాస్వామ్య పరిపాలనకు మూలస్తంభం. న్యాయపాలనకు శాశ్వత హామీ'.

# కాక్ రోచ్‌కు నిధులపై ఆరా

**న్యూఢిల్లీ :** కావలసినంత ఆహారం వచ్చింది. డ్రై ఫ్రూట్స్ ఊహించని విధంగా వచ్చాయి. మెడికల్ కిట్లు.. ఫాస్ట్ ఫుడ్.. డ్రింక్స్.. టెంట్లు.. రాళ్లు.. రప్పలు.. ఇవన్నీ ఆకాశరామన్న పంపించినట్టు పరుగులు పెట్టుకుంటూ వచ్చాయి. అసలు ఇవన్నీ ఎవరిచ్చారు.. ఎక్కడి నుంచి వచ్చాయి.. ఇంత ఖర్చు ఎవరు భరించారు.. అసలు ఆ పార్టీకి ఒక రూపం అంటూ లేదు. కనీసం క్షేత్రస్థాయిలో నిర్మాణం లేదు. కార్యకర్తలు లేరు. కేవలం సోషల్ మీడియా వేదికగా జరిగిన ప్రచారం ద్వారానే ఇంతటి ఉద్యమం పుట్టింది. మరి ఈ ఉద్యమం వెనుక ఉన్నది ఎవరు.. ఇప్పుడు ఈ విషయాలను బయట పెట్టే పనిలో పడ్డారు కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు.కాక్రోచ్ జనతా పార్టీ లో అధికార ప్రతినిధిగా సౌరవ్ దాస్ కొనసాగుతున్నారు. ఈయనకు సంబంధించి బ్యాంక్ ఖాతా వివరాలను దర్యాప్తు సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి దిమ్మ తిరిగిపోయే నిజాలు తెలిసిపోయాయి. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవహారంలో అసలు కోణం వేరే ఉందని తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీ నాయకులు.. జాతీయ వాదులు అనుమానించినట్టుగానే.. దీని వెనక పెద్ద వ్యవహారం సాగిందని.. విదేశీ శక్తులు ఉన్నాయని ఇప్పుడు తెలుస్తోంది.సౌరవ్ దాస్ ఖాతాలో కొన్ని సంవత్సరాలుగా లక్షల డాలర్లు జమవుతున్నాయి. ఆమధ్య ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చిందని సమాచారం. అయితే ఆ డబ్బులు ఆయన ఖాతాలో పడలేదని తెలుస్తోంది. 16 మిలియన్ డాలర్లను నార్వేజియన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ నో రాడ్ అనే సంస్థ ఇచ్చినట్టు సమాచారం. 2.4 మిలియన్ డాలర్లను లీడ్స్ ఫౌండేషన్ ఇచ్చినట్టు సమాచారం. తొమ్మిది లక్షల డాలర్లను ఓపెన్ సొసైటీ అనే సంస్థ ఇచ్చినట్టు తెలుస్తోంది.ఈ స్థాయిలో డాలర్ల సొమ్ము రావడంతోనే ఉద్యమాన్ని ఈ స్థాయిలో నిర్వహించగలిగారని జాతీయవాదులు ఆరోపిస్తున్నారు. పైగా ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇస్తామని ఒక సంస్థ ఈమెయిల్ ద్వారా సమాచారం పంపించడం దర్యాప్తు సంస్థల అధికారులను కలవరపాటుకు గురి చేస్తోంది. ఎక్కడో విదేశాల్లో ఉన్న వ్యక్తులు.. ఇక్కడ ఉద్యమాలకు డబ్బు ఇవ్వడం ఏంటనేది అర్థం కావడం. మరోవైపు బొద్దింకలు ఆందోళనలు చేస్తున్నప్పుడు కెనడా వేదికగా కార్యాలపాలు సాగించే ఖలిస్థాన్ వేర్పాటు వాదులు తెర ముందుకు వచ్చారు. ఇండియాలో ఇదే స్థాయిలో ఆందోళనలు చేస్తే భారీగా డబ్బులు ఇస్తామని ప్రకటించారు. దీనినిబట్టి కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల వెనుక విదేశీ శక్తులు ఉన్నాయని అర్థమవుతోంది.కేవలం డబ్బులు మాత్రమే కాకుండా ఆందోళనలు జరుగుతున్నప్పుడు అక్కడి యువత కోసం భారీగా ఆహారం వచ్చింది. దుస్తులు కూడా వచ్చాయి. ఇక రాళ్లు.. మెడికల్ కిట్లు.. డబ్బుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇదంతా కూడా విదేశీ శక్తుల కుట్ర అని.. వారి మాయలో పడి మన విద్యార్థులు నాశనం కాకుండా ఉండడానికే ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త పడిందని.. విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించిందని జాతీయ వాదులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే రోజుల్లో ఈ విచారణ మరింత వేగవంతంగా సాగితే అసలు నిజాలు బయటికి వస్తాయని.. అప్పుడు ముసుగు వీరులు.. కుట్ర వీరులు.. విదేశీ శక్తుల చేతిలో తొత్తులుగా మారిన వారు బయటపడతారని జాతీయవాదులు చెబుతున్నారు

# రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి





**పాక్స్ (పీఏసీఎస్) నూతన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2026-07-29) :** రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్ ) నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) నూతన పాలకవర్గ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీఏసీఎస్ చైర్మన్‌గా గరిసె రవికి మండల ప్రజలు గొప్ప బాధ్యతను అప్పగించారని తెలిపారు. ప్రజలు, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పదవికి గౌరవం తీసుకొచ్చేలా నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలందించాలని కోరారు. వలిగొండ మండల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ, భువనగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా వలిగొండ మండల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, విద్య, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా భావించేలా పనిచేస్తామని, కార్యకర్తల బలమే తమ బలమని స్పష్టం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ శ్రీ గరిసె రవి మాట్లాడుతూ.. తమపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రైతులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందిస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ భీమానాయక్, వలిగొండ గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్గ మాధవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని సహదేవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పద్మ అనంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సహకార సంఘ సభ్యులు, అధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేషనల్ హైవేపై వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ధర్నా



**మన తొలివెలుగు భువనగిరి రూరల్ ప్రతినిధి కే. నాగమణి 29 జులై 2026) :** భువనగిరి పట్టణం నుండి రామకృష్ణాపురం, రామచంద్రాపురం, పెంచికల్‌పాడు, చందుపట్ల, కుమ్మరిగూడెం, బండ సోమారం తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రతిరోజూ నేషనల్ హైవేను దాటాల్సి వస్తోందని, ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భువనగిరికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. తీన్మార్ మల్లన్న సహకారంతో, తెలంగాణ రాజ్యాధికార పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు షేక్ రియాజ్, పార్టీ నాయకుడు తాళ్లపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పక్క నియోజకవర్గాల్లో నేషనల్ హైవేపై బ్రిడ్జిలు మంజూరు చేస్తున్న ప్రభుత్వం, భువనగిరి నియోజకవర్గాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్ నెరవేరే వరకు ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎం.డి సోయల్, సాజిద్, బాజా కృష్ణ, బాజా మణితో పాటు రామకృష్ణాపురం, రామచంద్రాపురం, పెంచికల్‌పాడు, చందుపట్ల, కుమ్మరిగూడెం, బండ సోమారం తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాయిబాబాని సందర్శించుకున్న కుంభం



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (29 జులై 2026) :** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. స్థానిక సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సాయిబాబాని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో బాబాకి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన ఎమ్మెల్యే, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ.. జగద్గురువైన షిర్డీ సాయిబాబా దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపైనా ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు విలసిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. గురు పౌర్ణమి అనగా కేవలం పూజలు చేయడమే కాకుండా, గురువు చూపిన సత్యం, ధర్మం, కరుణ అనే మార్గాల్లో నడవడమే నిజమైన పూజ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బాబావారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా శ్రద్ధా సబూరీ స్మరణలతో మార్మోగింది.

# కేంద్రం విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్**




**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (29 జులై 2026) :** ఢిల్లీ విద్యార్థులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్యంపై దాడి అని, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని, ఇలాంటి కక్ష సాధింపు చర్యలతో పరిపాలన చేయలేరని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం రాఘవేంద్ర కన్వెన్షన్ హాల్లో సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డీ ఇమ్రాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. దేశ విద్యా వ్యవస్థలో పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం అందులో విఫలమైందని ఆరోపించారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు కారణమయ్యాయని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఢిల్లీలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరైన పద్ధతి కాదని, విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల నిర్వహణలో చోటు చేసుకున్న చోరీ ఆరోపణలపై బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన ఈ అంశంపై పూర్తి పారదర్శకతతో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాలయాల పేరుతో రాజకీయాలు చేసే వారు ఇలాంటి ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మికులు, రైతులు, విద్యార్థుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది యువత ప్రతినిధులు హాజరుకానున్న ఈ మహాసభలను జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు, యువత స్వాగతించి విజయవంతం చేయాలని కోరారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డీ ఇమ్రాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగోని గాలయ్య, చెక్క వెంకటేష్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుళ్ల లింగం, కుసుమని హరిచంద్ర, యేశాల అశోక్, పెరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు గాదెగాని మాణిక్యం, కళ్లేపల్లి మహేందర్, అన్నెపు వెంకట్, అన్నేమైన వెంకటేష్, దుబ్బాక భాస్కర్, మరుపాక వెంకటేష్, చౌడబోయిన కనకయ్య, దాసరి లక్ష్మయ్య, ఎల్లంకి మహేష్, బబ్బురి శ్రీధర్, కలకొండ సంజీవ, చిలివేరు అంజయ్య, ఆలేటి బాలరాజు, జెల్ది రాములు, ఇంజ హేమలత, వడ్లకొండ భారతమ్మ, అరే పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి




**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 జులై 2026) :** నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్నాయని, దీనివల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఈరంకి విశ్వనాథ్ గౌడ్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడా హరికృష్ణ తెలిపారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీజేవైం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేవైఎం జల్ పల్లి డివిజన్ నాయకులు గౌర మురళీకృష్ణ, వీరబతిని రాజేందర్ తదితరులతో త్రిపుర జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మనిషి జీవితంలో చదువు అత్యంత కీలకమైంది

**విజ్ఞానాన్ని, వివేకాన్ని, సంస్కారాన్ని పెంపొందిస్తుంది**

**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 జులై 2026) :** మనిషి జీవితంలో చదువు అత్యంత కీలకమైనదని, విజ్ఞానాన్ని, వివేకాన్ని, సంస్కారాన్ని పెంపొందించి, సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ అన్నారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 5 కమ్యూనిటీ హాల్ లో ఎడ్ ఎట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలోని ఎన్లైట్స్ ప్రాజెక్ట్ సంస్థ సహకారంతో పిల్లలకు కెరియర్ కౌన్సిలింగ్, గైడెన్సీ జరుపుకున్నారు. ఈ ప్రోగ్రాంలో ఎడ్ ఎట్ యాక్షన్ సంస్థ 35 మంది ఆడ పిల్లలకు ఎడ్యుకేషన్ మెటీరియల్ సహాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని చదువు యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలిపారు. కష్టపడితే సాధించనిది అంటూ ఏది ఉండదని, గురువులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలను శ్రద్ధగా వినాలని, సమయాన్ని వృథా చేయకుండా చదువకునే సమయంలో శ్రద్ధగా చదువుకోవాలన్నారు. దేశానికి సంపద నేటి విద్యార్థులేనని, దేశ ఔన్నాత్యాన్ని కాపాడగల శక్తి విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జంగా రెడ్డి, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు నహీం



భాయ్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అశ్విని, కమ్యూనిటీ ఆర్గనైజర్ నాగమణి, శ్యామల, విజయకుమారి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 జులై 2026) :** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం అలవర్చుకుంటే తప్పకుండా మానసిక ప్రశాంతత చేకూరుతుందని రంగారెడ్డి జిల్లా మంత్రి, ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి ప్రశాంతి హిల్స్ డివిజన్ నంది హిల్స్ కాలనీలోని శ్రీ దత్త సిద్ధాంతకర్త గోపాల కృష్ణానంద స్వామీజీ ఇంట్లో జరిగిన గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహస్య తత్వార్థ బోధనలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత అలవర్చుకుంటే సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. కవిత్వం, కథలు లేదా కళల ద్వారా తమను తాము వ్యక్తీకరించుకునే క్రమంలో ఆత్మవిశ్వాసం ఒక ఆయుధంగా మారుతుందన్నారు. లోతైన భావాలను కాగితంపై పెట్టాలన్నా, సమాజంలోని సమస్యల గురించి నిర్భయంగా రాయాలన్నా ఆత్మవిశ్వాసంతో కూడిన ఆధ్యాత్మిక పరిపక్వత ఎంతో అవసరమన్నారు. అందరూ బాగుండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం మీర్ పేట, ప్రశాంతి హిల్స్ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు, కే ఎల్ ఆర్, దేప భాస్కర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమేటి అమరేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు కామెడీ గోపాల్ రెడ్డిలను లను సన్మానించారు.

## పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**ఎమ్మెల్యే సామేల్ స్పష్టం**




**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (29 జులై 2026) :** మోత్కూరు పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సామేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని, గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయిస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కౌన్సిల్ ముందు ఉంచారు. ఇప్పటివరకు మొత్తం రూ. 1.46 కోట్ల చెల్లింపులు జరిగాయని వివరించారు. ఇందులో సిబ్బంది జీతాలకు రూ. 55.32 లక్షలు, ఎలక్షన్ ఖర్చులకు రూ. 30.86 లక్షలు, జేసీబీ, డోజర్ల నిర్వహణకు రూ. 9.23 లక్షలు, పారిశుధ్య పరికరాల కొనుగోలుకు రూ. 5.18 లక్షలు, పారిశుధ్య సిబ్బంది దుస్తులు, సబ్బులు, పీపీఈ కిట్ల కోసం రూ. 4.26 లక్షలు, ఇతర ఖర్చుల కింద రూ. 42.00 లక్షలు వెచ్చించినట్లు సభకు తెలిపారు. సమావేశంలో ప్రవేశపెట్టిన 10 ముఖ్యమైన అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కె. ప్రమీల, ఎస్. స్వామి, కె. శోభ, ఎం. అనురాధ, జి. శైలజ, పి. శ్రీవిద్య, బి. శ్రీకాంత్, ఎస్. మధు, కె. వెంకన్న, ఎం. రమణలతో పాటు మున్సిపల్ మేనేజర్ షాహబాజ్, అకౌంటెంట్ మత్స్యగిరి, సిబ్బంది మహేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ దేవాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**భక్తులతో నిండిన ఆలయ ప్రాంగణం**






**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ (29 జులై 2026) :** గురుపౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. గురువుగా భావించే దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ప్రత్యేక హోమం, గురు పాద పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల ప్రాముఖ్యత గురించి ప్రవచనం చేశారు. గురుదేవో భవ అంటూ భక్తులు గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

**డిప్యూటీ కమిషనర్ బీ. వెంకట్రామ్**



**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (29 జులై 2026) :** తెలంగాణ ఆధ్యాత్మికత, జానపద సంస్కృతి, సామూహిక భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా జీహెచ్ఎంసీ జల్ పల్లి సర్కిల్ పరిధి శ్రీరామ కాలనీలో అమ్మవారి ఆలయాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బీ. వెంకట్రామ్ పరిశీలించారు. జీహెచ్ఎంసీ సిబ్బంది ఆలయ ప్రాంతం చుట్టూ పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ఆషాడ మాస బోనాల సందర్భంగా ఆగస్టు 2న శ్రీరామ కాలనీలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మవారి ఆలయాలకు రంగులు వేయించి, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను చేసి, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంజాల అర్జున్, శివ, జీహెచ్ఎంసీ సిబ్బంది బుడుమాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి ఆరుతడి పంటలు వెయ్యాలి

**మండల వ్యవసాయశాఖ అధికారి రవీంద్రనాథ్**



**మన తొలివెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సీ.హెచ్ రాజు (29 జులై 2026) :** ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, ఆరుతడి పంటలు వెయ్యాలని, ఎల్ నినోను ఎదుర్కోవాలని వ్యవసాయ మండల అధికారి రఘునాథ్ అన్నారు. యాచారం మండలంలోని మంతంగౌడ్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఎల్ నినో, 'జలసిరి' అవగాహన సదస్సుపై బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి సంరక్షణ ప్రభుత్వ పథకాలపై గ్రామ ప్రజలకు, రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం, కమ్యూనిటీ సోక్ పిట్‌ల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు బోర్‌వెల్స్ , బావుల దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. (ఫార్మర్ రిజిస్టర్) రైతులందరూ తమ వివరాలను ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఆగస్టు నెలలో ప్రారంభం కానున్న పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఏఈఓ నవ్య, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి ఆటవీ ప్రాంతంలో భారీ సుడిగాలులు.. నేలకొరిగిన చెట్లు

**ములుగు :** ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి అటవీ ప్రాంతంలో భారీ పెద్ద సుడిగాలులు విధ్వంస సృష్టించాయి. వర్షంతో సహా టోర్నడో తరహాలో సుడిగాలులు కలవరం లేపాయి. ఫలితంగా అటవీ ప్రాంతం తో పాటు రోడ్డుపైనా విరిగి పలు చెట్లు పడిపోయాయి. రెండేళ్ల క్రితం మేడారం అడవుల్లో వచ్చిన సుడిగాలుల తరహాలోనే వచ్చిన సుడిగాలులతో అటవీ ప్రాంతంలో పెద్ద మొత్తంలో చెట్లు కూలిపోయాయి. వర్షం తో పాటు రాత్రి కావడంతో ఎన్ని చెట్లు విరిగి పడ్డాయో ఇప్పుడు చెప్పలేమని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు.

## గండిపేట్ సమీపంలో రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

**రంగారెడ్డి :** గండీపేట సమీపంలోని కొల్లూరు నియోపోలిస్ 1 ఏ ఎగ్జిట్ వద్ద నిలిపి ఉంచిన లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సురేందర్ (19), విద్యార్థిని ప్రణీతి రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బొమ్మలరామారం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రణీతి రెడ్డి ఏస్ కళాశాల (ఎల్.బి. నగర్)లో ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతోంది. పోలీసులు సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వరదనీటిలో వ్యక్తి గల్లంతు

**హైదరాబాద్ :** మియాపూర్ లో విషాద ఘటన చోటు చేసుకుంది. మియాపూర్ వైశాలి నగర్ వద్ద ఉన్న అండర్ పాస్ వద్ద వరద నిటిలో వ్యక్తి గల్లంతు అయ్యాడు. గల్లంతైన వ్యక్తి బాలయ్య(70) హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ వాసిగా గుర్తించారు. సీఎంసి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మియాపూర్ పోలీసులు మరియు హైడ్రా,ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు కుడా అక్కడికి చేరుకున్నాయి.
మియాపూర్ వైశాలి నగర్ రైల్వే అండర్ పాస్ వద్ద నాలా మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. మరమ్మతులు కోసం గత కోన్ని రోజులుగా అండర్ పాస్ ను అధికారులు మూసివేసారు.

## పాలిమర్స్ నోట్లు రెడీ

**ముంబై :** దేశంలో రూ.10, రూ.20 డినామినేషన్‌లలో పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. 2012లోనే ఈ ఆలోచన చేసినా.. అనేక అవాంతరాలతో అమలు కాలేదు. తాజాగా ఆర్‌బీఐ పాలిమర్ కరెన్సీ ముద్రించాలని నిర్ణయించింది. దీంతో చాలా మందిలో ఇప్పటికే చలామణిలో ఉన్న కాగితపు నోట్లు రద్దు అవుతాయా ఇప్పటికే చలామణిలో ఉన్న కాగితపు నోట్లు రద్దు అవుతాయా ఒక సందేహం ఏర్పడింది. దీనికి కేంద్రం వివరణ ఇచ్చింది. కొత్త నోట్లు వచ్చినంత మాత్రాన పాతవి రద్దు చేయమని స్పష్టం చేసింది. రెండు రకాల నోట్లు కలిసి మార్కెట్‌లో ఉంటాయని తెలిపింది.కొత్త పాలిమర్ నోట్ల ప్రవేశం పాత కాగితపు నోట్ల స్థానాన్ని పూర్తిగా భర్తీ చేసేది కాదు. ప్రస్తుతం చలామణిలో ఉన్న నోట్లు కొనసాగుతాయి. ప్రజలు తమ దగ్గర ఉన్న కాగితపు నోట్లను ఏ మార్పు లేకుండా ఉపయోగించవచ్చు. రెండు రకాల నోట్లు ఏకకాలంలో మార్కెట్‌లో ఉండటంతో ఎలాంటి గందరగోళం లేదా అసౌకర్యం కలగదు. ఇది సాధారణంగా కరెన్సీ మార్పులలో జరిగే దశలవారీ విధానమే.నోట్ల మన్నిక పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం పాలిమర్ నోట్లు ముద్రించాలని నిర్ణయించింది. కాగితపు నోట్లు త్వరగా చిరిగిపోతాయి, మురికి పడతాయి, నీటికి లేదా వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేవు. పాలిమర్ మెటీరియల్‌తో తయారైన నోట్లు ఎక్కువ కాలం నిలుస్తాయి. దీనివల్ల ముద్రణ ఖర్చు తగ్గుతుంది, నోట్లు తరచుగా మార్చాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలకు దారి తీస్తుంది. 2012లోనే ఇలాంటి ప్రయత్నం జరిగింది. అయితే సాంకేతిక కారణాలతో అప్పుడు అమలు కాలేదు. ఇప్పుడు సాంకేతికత అభివృద్ధి చెందడంతో, అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం కావడంతో ఈ నిర్ణయం మళ్లీ ముందుకు వచ్చింది. గత అనుభవాల నుంచి నేర్చుకుని జాగ్రత్తగా కేంద్రం అడుగులు వేస్తోంది.ప్రస్తుతం చేతిలో ఉన్న కాగితపు నోట్లను మార్చాల్సిన అవసరం లేదు. రెండు రకాల నోట్లు చెల్లుబాటు అవుతాయి. కొత్త నోట్లు క్రమంగా మార్కెట్‌లోకి వస్తాయి. దీనివల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదా భయాందోళనలు అవసరం లేదు. ప్రభుత్వం స్పష్టంగా చెప్పినట్టు, ఇది భర్తీ కాకుండా అదనపు ఎంపికగా వస్తోంది.

# ఆట స్థలాలు లేని శ్రీ చైతన్య పాఠశాలలు..!


**అనుమతులు ఎలా..?**
**అధికారుల నిర్లక్ష్యమా.. యాజమాన్యాల ప్రభావమా..?**
**డొమెస్టిక్ భవనాల్లో విద్యాబోధనపై అంతుచిక్కని అనుమానాలు**




**మన తొలివెలుగు తెలంగాణ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన శ్రీ చైతన్య పాఠశాలల నిర్వహణ తీరుపై పలు ప్రాంతాల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అనేక శాఖల్లో సరైన క్రీడా మైదానాలు లేకపోవడం, నివాస అవసరాల కోసం నిర్మించిన డొమెస్టిక్ భవనాల్లోనే విద్యాబోధన కొనసాగుతున్నదన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాథమిక సదుపాయాలు లేకుండానే కొన్ని శాఖలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తుండగా, సంబంధిత అధికారుల పర్యవేక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొదటి పేజీ తరువాయి మన తొలివెలుగు తెలంగాణ బ్యూరో : విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదు. విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి క్రీడలు అత్యంత కీలకం. జాతీయ విద్యా విధానం కూడా విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేస్తోంది. అయితే రాష్ట్రంలోని అనేక శ్రీ చైతన్య పాఠశాలల్లో కనీస ఆట స్థలం కూడా లేకపోవడంతో విద్యార్థులు నాలుగు గోడల మధ్యే పరిమితమవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తగిన భవనం, భద్రతా ప్రమాణాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విశాలమైన ప్రాంగణం, క్రీడా మైదానం వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. అయితే పలు ప్రాంతాల్లో ఆట స్థలాలు లేకుండానే శ్రీ చైతన్య పాఠశాలలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతి గదులు, కారిడార్లు, భవనం పరిసరాలకే పరిమితమవుతున్నారని చెబుతున్నారు. ఇంకోవైపు విద్యాసంస్థల కోసం ప్రత్యేకంగా రూపొందించిన భవనాల బదులు డొమెస్టిక్ లేదా నివాస గృహాలుగా అనుమతులు పొందిన భవనాల్లోనే పాఠశాలలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నివాస భవనాలు విద్యాసంస్థల అవసరాలకు పూర్తిగా అనుకూలంగా ఉండవని నిపుణులు పేర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు సురక్షితంగా బయటకు వెళ్లేందుకు అవసరమైన నిష్క్రమణ మార్గాలు, విశాలమైన ప్రాంగణం, పార్కింగ్, అగ్నిమాపక భద్రత వంటి అంశాలు పరిమితంగా ఉండే అవకాశముందని చెబుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పలు ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ఆట స్థలాలు లేకుండా, తగిన మౌలిక వసతులు లేకుండా పాఠశాలలు కొనసాగుతుంటే సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపిస్తుండగా, మరికొందరు కార్పొరేట్ విద్యాసంస్థల ప్రభావం వల్లే చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. విద్యా రంగంలో నాణ్యత కంటే వాణిజ్య ధోరణులు పెరుగుతున్నాయన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు కనీస మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల శారీరక వికాసం, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం అవసరమైన క్రీడా అవకాశాలు లేకపోవడం భవిష్యత్తులో ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తున్నప్పటికీ పిల్లలకు సరైన ఆట స్థలం, విశాలమైన ప్రాంగణం వంటి సదుపాయాలు లేకపోవడం బాధాకరమని అంటున్నారు. విద్యార్థుల భద్రత, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి శ్రీ చైతన్య పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల మౌలిక వసతులను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆట స్థలాలు, భవన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక సదుపాయాలపై సమగ్ర పరిశీలన జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం స్పందన కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. వాస్తవ పరిస్థితులు, అనుమతుల వివరాలు, విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలపై యాజమాన్యం వివరణ ఇస్తే పూర్తి చిత్రం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, భద్రత, సమగ్రాభివృద్ధి కంటే ఏ అంశం ముఖ్యమైనది కాదు. నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలైతేనే విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుంది. లేకపోతే "ఆట స్థలాలు లేని శ్రీ చైతన్య పాఠశాలలకు అనుమతులు ఎలా?" అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి అధికార యంత్రాంగానిదే అవుతుంది.

# బిజినెస్

## పసిడి రుణాలు 30 లక్షల కోట్లు!




**ముంబై :** బంగారం తాకట్టుపై రుణాలు తీసుకునేవారి సంఖ్య భారీగా పెరుగుతున్నది. ప్రస్తుతం రూ.18 లక్షల కోట్ల స్థాయిలో ఉన్న బంగారం రుణాలు వచ్చే రెండేండ్లలో రూ.30 లక్షల కోట్లకు చేరుకోనున్నట్టు తాజా సర్వేలు అంచనావేస్తున్నాయి.

బంగారం తాకట్టుపై రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థల్లో నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ)లు దూసుకుపోతున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. పసిడి రుణాల మంజూరులో బ్యాంకుల కంటే బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు(ఎన్‌బీఎఫ్‌సీ)లు వేగంగా వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయని పేర్కొంది. వీటి నిర్వహణలోని ఆస్తులు వచ్చే రెండేండ్లలో 35 శాతం మేర పెరుగనుండగా, మొత్తం బకాయిల్లో గతేడాది 22 శాతంగా ఉండగా, వచ్చే రెండేండ్లలో ఇది 23 శాతానికి ఎగబాకనున్నదని తెలిపింది. బ్యాంకులతో పోలిస్తే ఎన్‌బీఎఫ్‌సీలు బంగారం తాకట్టుపై రుణాలు విరివిగా మంజూరు చేస్తున్నాయని, వీటి వృద్ధి సరాసరిగా 30 శాతం నుంచి 35 శాతానికి ఎగబాకుతున్నదని వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో వార్షిక వృద్ధిరేటు 38 శాతంగా ఉండగా, వీటిలో బ్యాంకులు 35 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, ఎన్‌బీఎఫ్‌సీలు 54 శాతం పెరుగుదల కనిపించింది. రిటైల్ రంగంపై ఎన్‌బీఎఫ్‌సీలు మరింత దృష్టి సారించడం వల్లనే బంగారం రుణాలు భారీగా పెరిగాయని ఇక్రా వెల్లడించింది. బ్యాంకులతో పోలిస్తే ఎన్‌బీఎఫ్‌సీలు చిన్న స్థాయి నగరాల్లో సైతం తమ శాఖలను ఏర్పాటు చేయడంతో రుణాల లభ్యత మరింత సులువు అయింది.

## కోలుకున్న స్టాక్ మార్కెట్లు




**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. బ్లూచిప్ సంస్థల షేర్ల నుంచి లభించిన మద్దతుతోపాటు విదేశీ మదుపర్లు పెట్టుబడులు పెట్టడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా ఎగబాకాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 888.68 పాయింట్లు లేదా 1.16 శాతం ఎగబాకి 77,654.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 264.85 పాయింట్లు లేదా 1.10 శాతం అందుకొని 24,250.20 వద్ద ముగిసింది. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వు నిర్ణయానికి ముందు మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడ్డాయని జియోజిట్ ఫైనాన్షియల్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

# ఇక ఇంటి నిర్మాణం ఖరీదే

**పీవీసీ ఉత్పత్తుల ధరలు ప్రియం?**
**కొత్త దిగుమతి నిబంధనల్ని తెచ్చిన కేంద్రం**
**పెరుగనున్న వాటర్ పైపులు, ప్లంబింగ్ ఫిటింగ్స్, ఎలక్ట్రిక్ కేబుల్స్ ఖర్చులు**
**వ్యవసాయం, మౌలిక రంగంపైనా ప్రభావం**
**ఎంఎస్ఎంఈలకు దెబ్బ: జీటీఆర్ఐ**



**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయం ఎన్నో పరిశ్రమలను, మరెన్నో రంగాలను కుదేలు చేస్తున్నది. ఇండ్ల దగ్గర్నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌దాకా ఖరీదెక్కుతున్నాయి. సస్పెన్షన్ గ్రేడ్ పాలీవినైల్ క్లోరైడ్ (ఎస్–పీవీసీ) ముడి సరుకు దిగుమతులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) కనీస దిగుమతి ధర (ఎంఐపీ) నిబంధనను విధించింది. దీంతో వాటర్ పైపులు, ఇతర ప్లంబింగ్ ఫిట్టింగ్స్, విద్యుత్తు కేబుల్స్ తయారీ ఖర్చులు పెరిగిపోనున్నాయి. వీటన్నిటి తయారీకి ఎస్–పీవీసీ ముడి సరుకే ఆధారం మరి.

**ఇదీ సంగతి..**

గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) వివరాల ప్రకారం.. డీజీఎఫ్‌టీ ఇటీవలి నోటిఫికేషన్‌తో ఎస్–పీవీసీ ముడి సరుకు పదార్థాల దిగుమతులు ఉచితం నుంచి ఆంక్షల పరిధిలోకి వచ్చాయి. ధర, బీమా, రవాణా విలువతో కలిపి కిలో 0.766 డాలర్లు (ప్రస్తుతం డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ప్రకారం రూ.73.39) లేదా అంతకంటే తక్కువగా ఉన్న పీవీసీ ముడి సరుకు దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తిస్తాయి. దీంతో ఈ దిగుమతులకు ఇకపై కస్టమ్స్ సుంకాలుంటాయి. అలాగే డీజీఎఫ్‌టీ నుంచి లైసెన్స్ కూడా తప్పనిసరి. అయితే కిలో విలువ 0.766 డాలర్లకు మించి ఉన్న సరుకు దిగుమతులు ఎప్పట్లాగే ఉచితం. ఈ నిబంధనలు వచ్చే 6 నెలలపాటు అమల్లో ఉంటాయి. ఈ క్రమంలో ఇంటి నిర్మాణ వ్యయాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ఖర్చులు పెరుగుతాయని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఇండ్లలో వాడే వాటర్ సైప్లై పైపులు, ఇతర ఫిట్టింగ్స్, ఎలక్ట్రికల్ కేబుల్స్ తయారీకి డీజీఎఫ్‌టీ పెట్టిన పరిమితి లోపున్న ఈ పీవీసీ ముడి సరుకునే ఎక్కువగా వినియోగిస్తున్నారు.

కేంద్రం తెచ్చిన నిబంధనలతో రిలయన్స్ ఇండస్ట్రీస్, కెమ్‌ప్లాస్ట్ సన్మార్, డీసీఎం శ్రీరామ్ వంటి దేశీయంగా ఉన్న బడా పీవీసీ ముడి సరుకు తయారీదారులకే లాభమని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. పెరిగే డిమాండ్‌కు తగ్గట్టు ఆయా కంపెనీలు ధరలు పెంచినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే పీవీసీ పైపులను ఎక్కువగా వాడే వ్యవసాయం, నిర్మాణ, మౌలిక రంగాలకు దెబ్బేనని హెచ్చరిస్తున్నారు.

**ఎంఎస్ఎంఈలకు నష్టం**

పీవీసీ పైపులు, ఫిట్టింగ్స్, కేబుల్స్, స్ప్రింగ్ పైప్స్, ఫిల్మ్, పాదరక్షలు, వైద్య ఉత్పత్తులు తదితరాలను తయారు చేసే ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వ నిర్ణయం ప్రధానంగా నష్టాన్ని కలిగిస్తుందని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. ముడి సరుకు వ్యయం భారంగా మారుతుందని అంటున్నారు. చివరకు ఆయా ఉత్పత్తుల ధరలను పెంచాల్సి వస్తుందని, అది అంతిమంగా వినియోగదారులకే దెబ్బని వివరిస్తున్నారు. నిజానికి చౌకగా విదేశాల నుంచి దేశీయ మార్కెట్‌లోకి వస్తున్న ఈ పీవీసీ ముడి సరుకుతో స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న సంస్థలు నష్టపోతున్నాయని, వారికి మద్దతు ఇచ్చేందుకు, ధరల స్థిరీకరణ, నాణ్యమైన ఉత్పత్తులను పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం వివరిస్తున్నది. అయితే ఈ ఆంక్షలతో దిగుమతులు తగ్గకపోగా, అదనపు భారం వల్ల ఆయా ఉత్పత్తుల ధరలు దేశీయ మార్కెట్‌లో పెరిగి వినియోగదారులే నష్టపోయే అవకాశాలున్నాయని జీటీఆర్ఐ అంటున్నది. దేశీయ డిమాండ్‌కు తగ్గ పీవీసీ ముడి సరుకు స్థానికంగా ఉత్పత్తి కాలేకపోతుండటమే ఇందుకు కారణమని చెప్తున్నది.

గత ఆర్థిక సంవత్సరం (2025–26)లో దాదాపు 1.63 బిలియన్ డాలర్ల విలువైన పీవీసీ ముడి సరుకు భారత్‌లోకి దిగుమతి.

చైనా నుంచే భారత్‌కు ఎక్కువగా దిగుమతులు. తర్వాత స్థానంలో జపాన్, తైవాన్, కొరియా, మెక్సికో, ఇండోనేషియా, థాయిలాండ్, అమెరికా, సింగపూర్, వియత్నాం.

ఆయా దేశాల నుంచి భారత్‌కు వచ్చే పీవీసీ ముడి సరుకు సగటు దిగుమతి ధరలు కిలోకు 0.65 డాలర్ల నుంచి 0.75 డాలర్లదాకా ఉన్నాయి. ఏటా భారత్‌లో సుమారు 4.7 మిలియన్ మెట్రిక్ టన్నుల పీవీసీ ముడి సరుకు వినియోగం. ఇందులో సస్పెన్షన్ గ్రేడ్ పీవీసీ ముడి సరుకు వాటా దాదాపు 4.5 మిలియన్ మెట్రిక్ టన్నులు. దేశీయ ఉత్పాదక సామర్థ్యం 1.7 మిలియన్ మెట్రిక్ టన్నులే. డిమాండ్‌లో ఇది 36 శాతానికి మాత్రమే సమానం. ఫలితంగా 64 శాతం అవసరాలు దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి.

## చిప్ ఇండస్ట్రీలో చైనా సంచలనం

**ఏఎస్ఎంఎల్ ఆధిపత్యానికి డ్రాగన్ బ్రేక్?**
**దేశీయంగా డీయూవీ లితోగ్రఫీ మెషీన్ల తయారీ**



**బీజింగ్ :** ఉత్పాదక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే చైనా.. చిప్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది. ఎన్నో ఏండ్లుగా సెమీకండక్టర్ పరిశ్రమలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న డచ్ కంపెనీ ఏఎస్ఎంఎల్‌కు చెక్ పెట్టింది మరి. ప్రపంచంలో చిప్‌ల తయారీలో అత్యంత అధునాతన లితోగ్రఫీ మెషీన్లను ఏఎస్ఎంఎల్ మాత్రమే వినియోగిస్తున్నదని అంచనా. అయితే ఈ అంచనాలను తారుమారు చేస్తూ డ్రాగన్ కంట్రీ పెద్ద ఎత్తున ఇమ్మర్షన్ డీప్ అల్ట్రావాయిలెట్ (డీయూవీ) లితోగ్రఫీ మెషీన్లను స్థానికంగా అభివృద్ధి చేస్తున్నదిప్పుడు. ప్రభుత్వ రంగ సంస్థ షాంఘై ఐషెంగ్నా ఎలక్ట్రానిక్ టెక్నాలజీ గ్రూప్ ఈ డీయూవీ మెషీన్లను తయారు చేస్తున్నది. వివిధ ప్రధాన చైనీస్ లితోగ్రఫీ స్టార్టప్‌లకు చెందిన ఇంజినీరింగ్ బృందాల సహకారం తీసుకుంటున్నట్టు చెప్తున్నారు.

**ధరలు తగ్గుతాయా?**

ప్రస్తుతం ఎన్నో రంగాలు చిప్‌ల వినియోగంపైనే ఆధారపడి ఉన్నాయి. అయితే అమెరికా, తైవాన్, దక్షిణ కొరియా, ఐరోపా దేశాలదే తయారీలో హవా. ఈ క్రమంలో చైనా ఎంట్రీ మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. మాన్యుఫ్యాక్చరింగ్‌లో చైనా దూకుడు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీంతో చైనా చిప్‌లు మార్కెట్‌లోకి అందుబాటులోకి వస్తే భారీగా ధరలు తగ్గుతాయన్న అంచనాలు నెలకొన్నాయి. నిజానికి చిప్‌ల తయారీకి కావాల్సిన అన్ని వనరులు చైనాలో పుష్కలంగా ఉన్నాయి. ఈ క్రమంలో చైనాలో డీయూవీ లితోగ్రఫీ మెషీన్లు మార్కెట్‌లోకి వస్తే చిప్ ఇండస్ట్రీ రూపురేఖలే మారిపోగలవన్న అంచనాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. అయితే డీయూవీ మెషీన్లు ఇంకా టెస్టింగ్ దశలోనే ఉన్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి.

# స్పోర్ట్స్

# వైస్ కెప్టెన్‌గా ఎంపికైన వైభవ్ సూర్యవంశీ




భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్న కొద్ది రోజులకే, భారత దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీ 2026 కోసం ప్రకటించిన ఈస్ట్ జోన్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు సంపాదించిన వైభవ్ ఇప్పటివరకు ఎనిమిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడినా, భారత క్రికెట్ భవిష్యత్తు స్టార్‌గా గుర్తింపు పొందుతున్నాడు.

జూలై 29న ప్రకటించిన 15 మంది సభ్యుల ఈస్ట్ జోన్ జట్టుకు భారత వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా ఎంపిక కాగా, వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు.

ఈ జట్టులో భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ, ముకేశ్ కుమార్, షాబాజ్ అహ్మద్, అభిమన్యు ఈశ్వరన్, అనుకుల్ రాయ్, విరాట్ సింగ్ తదితరులు కూడా చోటు దక్కించుకున్నారు.

దులీప్ ట్రోఫీ 2026 ఈస్ట్ జోన్ జట్టు: అభిమన్యు ఈశ్వరన్, సుదీప్ కుమార్ ఘరామి, షాబాజ్ అహ్మద్, సూరజ్ సింధు జైస్వాల్, మహ్మద్ షమీ, ముకేశ్ కుమార్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), కుమార్ కుషాగ్ర, శిఖర్ మోహన్, అనుకుల్ రాయ్, విరాట్ సింగ్, సుభ్రాంశు సేనాపతి, వైభవ్ సూర్యవంశీ (వైస్ కెప్టెన్), దేనీష్ దాస్, అభిజిత్ సర్కార్.

స్టాండ్‌బై ఆటగాళ్లు: ఆయుష్ లోహరుకా, శ్రీదామ్ పాల్, సాంబిత్ ఎస్. బరాల్, శరణ్‌దీప్ సింగ్, స్వస్తిక్ సమల్.

కాగా, దులీప్ ట్రోఫీ ఆగస్ట్ 23 నుండి సెప్టెంబర్ 10 వరకు జరుగనుంది. 23నే ప్రారంభం కానున్న తొలి క్వార్టర్ ఫైనల్లో ఈస్ట్ జోన్ జట్టు నార్త్ ఈస్ట్ జోన్‌తో తలపడనుంది. ఆగస్ట్ 15 నుండి 27 మధ్యలో టీమిండియా శ్రీలంక పర్యటనలో రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నప్పటికీ.. టెస్ట్ జట్టులో ఇషాన్, వైభవ్‌కు చోటు దక్కని విషయం తెలిసిందే.

# బంగ్లాదేశ్‌కు కొత్త కెప్టెన్




2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌కు ముందు బంగ్లాదేశ్ క్రికెట్ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. వన్డే జట్టుకు కొత్త కెప్టెన్‌గా సీనియర్ బ్యాటర్ లిట్టన్ దాస్ నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని ఆ దేశ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఇటీవలి కాలంలో మెహిదీ హసన్ మిరాజ్ సారథ్యంలో జట్టు ఆశించిన ఫలితాలు సాధించకపోవడంతో నాయకత్వంలో మార్పు చేయాలని బోర్డు నిర్ణయించింది.

లిట్టన్ దాస్‌కు నాయకత్వ అనుభవం కూడా బాగానే ఉంది. గతంలో బంగ్లాదేశ్ వన్డే జట్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన, 2021 నుంచి 2026 వరకు టీ20 జట్టుకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఒక టెస్టులో కూడా జట్టును నడిపించాడు.

ఈ ఏడాది డిసెంబరులో దక్షిణాఫ్రికా పర్యటనలో జరిగే వన్డే సిరీస్ నుంచి లిట్టన్ దాస్ అధికారికంగా కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. దాస్ వన్డే, టీ20 జట్లకు నాయకత్వం వహించనుండగా.. నజ్ముల్ హసన్ షాంటో టెస్ట్ జట్టు సారథిగా ఉన్నాడు. బంగ్లాదేశ్ తాజాగా జింబాబ్వే పర్యటనలో ఘోరంగా విఫలమైన విషయం తెలిసిందే. ఆగస్ట్‌లో ఈ జట్టు ఆస్ట్రేలియాలో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది.

## ఐపీఎల్ బిజినెస్ విలువ 20 బిలియన్ డాలర్లు.. టాప్ బ్రాండ్‌గా ఆర్సీబీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ విలువ తొలిసారి 20 బిలియన్ డాలర్ల (1.9 లక్షల కోట్లు) మార్క్‌ను దాటేసింది. అదే విధంగా ఐపీఎల్ (శ్రూా 2026)లో టాప్ బ్రాండ్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలిచింది. వరుసగా రెండు సీజన్లలో కప్పును సొంతం చేసుకున్న ఆర్సీబీ తన మార్కెట్‌ను పెంచుకుంది. ప్రస్తుతం ఆర్సీబీ విలువ 300 మిలియన్ డాలర్లకుపైగా ఉంది. 2026లో ఐపీఎల్ విలువను హౌలిహాన్‌లోకి స్టడీ చేసి నివేదికను విడుదల చేసింది. గతేడాదితో పోలిస్తే లీగ్ బిజినెస్ విలువ 11.4 శాతం పెరిగినట్లు పేర్కొంది.

మూడేళ్ల కిందట ఐపీఎల్ బిజినెస్ విలువ 15.4 బిలియన్ డాలర్లు (రూ.1.47 లక్షల కోట్లు) ఉండేది.

2025 నాటికి 18.5 బిలియన్ డాలర్లు (రూ. 1.75 లక్షల కోట్లు)

ఈ ఏడాది ఐపీఎల్ బిజినెస్ విలువ 20.6 బిలియన్ డాలర్లు (రూ. 1.90 లక్షల కోట్లు)కు పెరిగింది.


మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ల విక్రయాలు కలిపి మొత్తం ఆదాయం 1.8 బిలియన్ డాలర్లు (రూ. 1.70 లక్షల కోట్లు) దాటిందని నివేదిక అంచనా వేసింది.

విలువ పరంగా తొలి స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉండగా.. ఆ తర్వాత వరుసలో ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఉన్నాయి.




## రెండు భాగాలుగా అల్లు అర్జున్ 'రాకా'.. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నాడు?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.




# గంగ యాక్షన్

గంగ రంగంలోకి దిగి, ఏ రేంజ్‌లో విలన్ల భరతం పట్టాడో తెలుసుకోవాలంటే 'భోగి' సినిమా చూడాల్సిందే. గంగ ఎవరంటే హీరో శర్వానంద్. సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం క్లైమాక్స్‌ని ఇటీవల చిత్రీకరించారు. ఇందులో భాగంగా తెరకెక్కించిన భారీ యాక్షన్ షూట్‌లో శర్వానంద్, 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. 20 రోజులకు పైగా ఈ చిత్రీకరణ జరిగింది. ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ డిజైన్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించిన భారీ సెట్‌లో చిత్రీకరించారు. "ఈ షెడ్యూల్ కోసం మూడు నెలలు ప్రీ- ప్రొడక్షన్ పనులు నిర్వహించాం. ఈ యాక్షన్ ఎపిసోడ్ ప్రేక్షకుల ఒళ్లు జలదరించేలా చేస్తుంది. గంగ పాత్ర కోసం శర్వానంద్ ప్రతిరోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవాల్సి వచ్చేది. మేకప్ తొలగించడానికి గంట పట్టేది. ఈ పాత్ర కోసం శర్వా ట్రాన్స్‌ఫార్మ్ అయిన విధానం, ఆయన నటన, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. 1960 నేపథ్యంలో తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో ఈ కథ సాగుతుంది. గ్రామీణ నేపథ్యం, బలమైన భావోద్వేగాలు, భారీ యాక్షన్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చేలా ఉంటుంది" అని చిత్రబృందం పేర్కొంది. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్, కెమెరా: కిషోర్ కుమార్ అరోకియా, సమర్పణ: లక్ష్మి రాధామోహన్.

# గారాల తనయ సంపూర్ణ

వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేశారు. ఇటీవలే చిట్టిబాబు పాత్రలో వెంకటేష్‌ను, స్వర్ణ పాత్రలో కథానాయిక శ్రీనిధిశెట్టిని పరిచయం చేసిన విషయం తెలిసిందే. బుధవారం 'సంపూర్ణ' పాత్రలో యువినా పార్థవిని ఇంట్రడ్యూస్ చేస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు, స్వర్ణ దంపతుల గారాల కూతురిగా సంపూర్ణ కనిపిస్తుందని.. అల్లరి, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన ఆమె పాత్ర నవ్వుల్ని పండిస్తుందని, కుటుంబంలో అనుకోని సంఘటనలకు కూడా కారణమవుతుందని మేకర్స్ తెలిపారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





# పళ్లబురుసు పంచే వినోదం

తెలంగాణ గ్రామీణ కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'పళ్లబురుసు'. 'బలగం'ఫేమ్ సుధాకర్ రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన పాత్రధారులు. ఉదయ్‌చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను హీరో నాగచైతన్య విడుదల చేశారు. వేపపుల్లతో పళ్లు తోముకుంటూ పొలాల వెంట నడుస్తూ పోతున్న పెద్దాయన సుధాకర్ రెడ్డిని చూసి గ్రామ యువకులు 'తాత.. ఇంకా పళ్లబురుసు తీయలే' అని అడగటం, మరో యువకుడు 'ఏం తాత.. మళ్ల యాప బురుసు పెట్టివవ్..' అంటూ ఆటపట్టించే సన్నివేశాలతో టీజర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. పల్లెటూరి మనుషులు, అక్కడి వాతావరణం, విచిత్రమైన పాత్రలతో ఆకట్టుకుంది. తెలంగాణ పల్లె నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని, ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17067